# శ్రీ వారి సేవ

—అబ్బూరి

అయ్యా ఇక్కడ మన బస్తీలో ప్రతి ఏటా శ్రీరామనవమిచేస్తూ వుంటామండి. ఏదో తమబోటి పెద్దలంతా తృణమో పణమో స్వామివారికి అర్పిస్తూవుంటారు. అట్లాగె తమరు కూడా ఏదైనా తోచిన సహాయము చేయమని మా విన్నపము.

మీ రేమిఇస్తూవుంటారు స్వామికి అని అడిగాడు ఆ వచ్చిన ఆగంతకులని శేఠ్ గోవిందదాసు తన మామూలు వ్యాపార సరళిలో.

నేనాఅండి ప్రతిఏటా స్వామి వారి పేర అన్నదానం చేస్తానండి అని సమాధానం ఇచ్చాడు శరభయ్య పంతులు సగర్వంగా, సౌమ్యుడు, లౌకికుడున్నూ కూడా. చాలాఅండి అన్నదానం క్రింద చాలా వెచ్చిస్తారు అనివంత పలికాడు అవధాని. భటాళిజు స్వభావం కలవాడని ప్రతీతి. అట్లాగా అంటూ శేఠ్ జీ పదికొండు రూపాయలు ఇచ్చాడు వారికి. నమస్కారాలు పెడుతూ, వారిపేర చీటిప్రాసిఇచ్చాడు అవధాని.

ఈవిధంగా ప్రతిఏటా సాగే ఉత్సవాల్లో మన శరభయ్య పంతులు, అవధాన్లు దేవైచేయు అవూళ్ళో, ఆవూరి కొచ్చె కళాకారులు కాని, కథకులు గాని, గాయకులు గాని వారు ఈ భక్త బృందాన్ని దర్శించటమో, వీరు వారిని చూట్టమో జరుగుతూవుంటుంది. దేవుడి పేర కళ్యాణా మహోత్సవాలు అట్లా వుంచి నృత్య, సంగీత ప్రదర్శనాలు బహుజోరుగా జరుగుతాయని ప్రతీతి. ఆ ఏడు ఏదో కార్యవశిమీద ఆ వూరి వెళ్ళి ఇదంతా చూట్టం తటస్థించింది.

ఇక శ్రీరామనవమి ఒక నెలరోజులు వుందనగా ఆ వూళ్ళో చందావసూళ్ళ తహశీలు వసూళ్లలా జరుగుతున్నాయి. మా వాడు కూడా ఏదో ఇచ్చి పంపి నాతో అన్నాడు గదా వీరు చాల భక్తులు, సహృదయులు ప్రతి ఏటా స్వామివారికి సేవలుచేస్తువుంటారు అని అప్పుడు నా కెందుకో ఒక సహజమైన అనుమానం కల్గింది. ఇంతటిభక్తులు ప్రతి ఏటా ఒక్కసారే స్వామి వారి సేవ చేయటమేమిటి అని ఇందులో పరమార్థం ఏదోవుందిరా అన్నాను మావాడితో ఆ నీముఖం... అంటూ అట్లాగే అనుమాన పడతావు అన్నాడు మావాడు తన నిత్యధోరణిలో.

పురాణాలనునమ్మని రోజుల్లో, మత ధర్మము అడుగంటె రోజుల్లో ఏదైనా ధర్మ ప్రచారానికని సమాజోద్ధరణకి, సమయము వీలు చూసుకొని ఇట్టి శ్రీరామనవమి మిషతో పుణ్యమ్ము, పురుషార్థము సంపాయిస్తున్నారేమో అని సమాధానపడ్డాను.

ఆరోజు ఎండ బాగావుంది పనిమీద బయటకెళ్ళాల్సివచ్చి బయలుదేరి దారిలో మా రామంని చూసి చాలారోజులైందని వాడింటికెళ్ళాను. ఎక్కడో విన్న గొంతుకగావుంది మావాడి ప్రక్కవాటాలోనుంచి వినపడుతోంది.

అయ్యా క్రితంసంవత్సరం లాగానే అమ్మగారిచేత పాటకచేరి మన పందిట్లో చేయించవలనని మా మనవి ఏదో లోగడ మాదిరిగానే సత్కరించుకుంటాము. ప్రక్కన మరోగొంతు సరె నన్నది కొంచెమాగి మాళ్ళా మొదటి గొంతు అయ్యా తమ ఆఫీసులో ఏదో కాళీలు వున్నవట అందులో మావాణ్ణి కాస్త ఇరికిద్దురూ ఎంతైన పుణ్యముంటుంది. వుట్టిగా తిరుగుతున్నాడు అన్నది మొదటిగొంతు సరెమూద్దాం లెండి అవధానిగారు...... పంపించండి అంటున్నారు ప్రక్కవాటా ఆఫీసరుగారు.

ఓహోవీరా అనుకొని మావాడితో మాట్లాడి మళ్ళీబయలు దేరాను నా పని కోసం, తీరా అది శరభయ్యపంతులు దివ్యసౌధమట దానిలోనె వుంటున్నారు మా వకీలుగారు వకీలుగారు లేని కారణంగా కాస్సేపు వరండాలో కూర్చోవాల్సివచ్చింది. కూర్చుని కూర్చుని విసుగెత్తి ప్రక్క పూలబాటవేపు వెళ్ళినుంచున్నాను. ప్రక్కవాటాలో ఇంటి వారు వుంటారుట అందులో మంచి రెండుగొంతుకలు వినవస్తున్నవి.

మొదటి గొంతు ఏదో విన్నామనుకొండి మీకథ కొత్తపేటలో మావాళ్ళకి నచ్చలెదంటున్నారు. (ఇది శరభయ్యగారి గొంతు)

రెండవగొంతు: అయ్యా, మీరు పెద్దలు, పురుషసింహాలు, ఆమాత్రం మీరు చెపితె మీ కమిటీవారు వినరంటారా. (ఇది ఆడగొంతు)

[తరువాయి 24వ పుట]

CHUKKANI WEEKLY 6-5-1972 Phone : 43173 Regd. No. H. 979

# కథ చెప్పేదెవరు?

## జవాబులు

1-4-72 సంచిక

బహుమతి పొందిన వారు

'భార్యారూపవతి శత్రువు'

కె. చంద్రశేఖర్

మచిలీపట్టణము

వ్రాసినవారు: శివప్రసాద్.

పంపినవారు.—

'నిజమైన అనుమానం'

ఎ. రవి

హైదరాబాదు

'స్వయంకృతం'

ఎల్. ఎస్. ప్రకాశరావు

అన్నవరం

8-4-72 సంచిక

బహుమతి పొందిన వారు

'అంతస్తులు'

కె. విజయ

గుంటూరు.

అసమర్థుడు

పి. రవీంద్రనాద్

తెనాలి.

వ్రాసినవారు :—

ప్రసాద్

హైదరాబాదు

పంపినవారు:—

'విలువలేని మనుష్యులు'

ఏ. రవి. హైదరాబాదు.

మధాంధుల వేట

నరసింహస్వామి హైదరాబాదు

'తినెపూసినకత్తి'

ఎ. అహల్యారావు

బాపట్ల

22-4-72

బహుమతి పొందినవారు

"కామాంధులు"

సి. పద్మనాభరావు

విశాఖపట్టణము

వ్రాసినవారు

సుధామ

హైదరాబాదు

వీడని బంధాలు

ఎన్. వి కె ఎస్, జగన్నాధరావు

హైదరాబాదు

తీరని కామం

మాయని పాపం

పూరి బాలస్వామిగుప్త

హైదరాబాదు.

అనుకున్నదొకటి

అయినదొకటి

కె. కమలాకర్

నిజామాబాదు.

(11వ పుట నుండి)

శరభయ్య పంతులు: బాగుండని బాన్నిగురించి చెపితేమాత్రం, అవతల వారికి నచ్చనద్దా లక్ష్మీదేవమ్మగారు.

లక్ష్మీదేవి: ఇదిగో మీతోనాకు కొంచెము పరిచయమున్నా అంత చనువు కొత్తపేట వారితో వున్నట్లు లేదను కోండి అంతమాత్రాన నా కథకి బాన్సు ఇవ్వరా (అనురాగ ధోరణిగా వుంది)

శరభయ్య పంతులు: చనువు ఇది వరకు లేకపోతె ఇప్పుడు చనువుగా వుండకూడదటంటే అంటూ పంతులు గారు ఏదో గుసగుసలాడుతున్నట్లుంది.

సరేలెండి అప్పటికి తప్పక వస్తాగా అంటోంది లక్ష్మీదేవి గారు.

ఇంతలోనె మా వకీలుగారి కారు హారనువిన్పడింది. నేను వారివాటాలో కెళ్ళి ఎచ్చిన పని చూసుకుని తిరిగివచ్చారు బసకి. ఇంక రెండురోజులకి నేను తిరిగి వస్తూండగా అక్కడ శ్రీరామనవమి కార్యక్రమపట్టిక ఎవరో తీసుకువచ్చి నా కిచ్చారు. రెండవరోజు కార్యక్రమంలో శ్రీమతి లక్ష్మీదేవిగారి పేరు వున్నది.

అవును శ్రీ శరభయ్యపంతులు, అవధాన్లగార్లు, భక్తులు సహృదయులు ప్రతి పటా శ్రీ వారికి శేవచేస్తూ వుంటారు అని అనుకొని తిరిగివచ్చాను.

-: ముఖచిత్రం :-

"శభాష్ పాపన్న" లో

సావిత్రి

Edited Published by KASINADHUNI SUBRAMANYAM Sultan Bazar, Opp: Dilshad Talkies Hyderabad. Printed at Udaya Printers, Hyderabad.